అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 331 | 10-01-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు



**ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా**
**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్,
కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి... మిగతా 2లో

## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు



**పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది**

రాయ్‌పూర్,
ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావో యిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధి కారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన.. మిగతా 2లో



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు.

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి
- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం

2లో



2 లో..

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారం భోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత**

హైదరాబాద్,
తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయా లన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గ దర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమిం చారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త



టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.



2

## నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

**గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు**
**గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం**

స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు,



2

## నిరుద్యోగులను కలిసే దమ్ము రేవంత్‌కు ఉందా?: హరీష్ రావు

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు సినిమా థియేటర్ ఓపెనింగ్‌కు వెళ్తున్నారని, ఇప్పుడు అదే అశోక్ నగర్‌లో నిరుద్యోగులను కలిసే దమ్ముందా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. అదే అశోక్ నగర్‌లో ఎన్నికల సమయంలో రేవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదని



మండిపడ్డారు. ఆ థియేటర్ పక్కనే సెంట్రల్ లైబ్రరీ ఉంటుందని, ఇప్పుడు ఒక్కసారి అక్కడికి వెళ్లిరా? అని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మొన్న శ్రీధర్ బాబు అసెంబ్లీలో అందరికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేమని చేతులెత్తేశారని, భట్టి విక్రమార్క ఏమో జాబ్ క్యాలెండర్ పెట్టి జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని చురకలంటించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు వెళ్తుం టే వేల మంది పోలీసులను భద్రతగా పెట్టుకున్నారని మండిపడ్డారు. నిన్న మొన్న నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరసనలు చేస్తే పోలీసులతో బూతులు తిట్టించడంతో కొట్టించారని దుయ్యబట్టారు.



2

## కెసిఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

# టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

### ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.

# ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

### పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

మొదటి పేజీ తరువాయి

లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

### అదే తన జీవిత లక్ష్యం అన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలకు శ్రీకారం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షరకలం ప్రతినిధి**

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారం భోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకూ, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

### డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్టైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

# వివాదాలు కాదు..పరిష్కారాలు ముఖ్యం

### ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి

### జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం

### మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం

### ఏపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన

### కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం

### రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**





రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబానికి విదేశాల్లో భారీ పెట్టుబడులు

### దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్న ఘనులు

### పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ అబద్దాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం నిలదీశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీగజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని తాజ్ కృష్ణా హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌లో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించు కున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు. ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.

# శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

### ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరు అరెస్ట్

**తిరువనంతపురం, అక్షరకలం ప్రతినిధి**

కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేస్ను ÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఉన్ని కృష్ణన్ అనే దాత వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని తీసుకెళ్లారు. ఆ టైంలో ఈ పనిని పూర్తి చేయడానికి చెన్నైలోని ఓ కంపెనీకి ఇచ్చారు. ఆ రాగ తాపడాలను తొలగించే టైంలో రికార్డుల్లో వాటి బరువును 42.100 కిలోలుగా పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్ఖైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత కనిపించకుండా పోయిందని ఆ కంపెనీ వెల్లడించింది. ఇందులో ఏదో తిరకాసు జరిగినట్లు అధికారులు గుర్తించి, విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణలో ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు నిందితులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

### గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు

### గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్గ÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి

**నల్లగొండ,**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు క్షమంగా రాకపోకలు సాగించుటకు పారిశ్రామిక వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో లేదా అవసరం ఉన్నంతవరకే రాకపోకలు సాగించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర కలం సూర్యాపేట**




శుక్రవారం కలెక్టరేట్ వి సి హాల్ నుండి జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ తో కలిసి సిమెంట్ కంపెనీ, రైస్ మిల్లర్స్, లారీ ఓనర్స్ ప్రతినిధులతో వెబ్ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి--65 పై హైదరాబాద్ నుండి ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు ఆంధ్రకు రాకపోకలు సాగిస్తున్నందు వలన మరియు తేలికపాటి వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను, ట్రాఫిక్ రద్దీని నివారించుటకు మరియు పండుగ కాలంలో వాహనాలు సాఫీగా ప్రయాణించుటకు హైవేపై భారీ లోడ్ వాహనాల రాకపోకలను తగ్గించవలసిందిగా నిర్ణయించబడింది.కావున లారీ ఓనర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్లు, సిమెంట్ కంపెనీ ప్రతినిధులు వారి యొక్క ఉత్పాదనలను ఎగుమతి దిగుమతులను పురస్కరించుకొని జనవరి 10 నుండి 18 వరకు లారీలు, ట్రక్కులు మరియు ఇతర భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలలో రద్దీ తక్కువ ఉన్న రూట్లో వెళ్లాలని అవసరముని బట్టి తగ్గించుకోవాలని అవసరమైన సరుకులు మరియు అత్యవసర సరఫరాలను తరలించే క్రమంలో సంబంధిత పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారుల నుండి తగిన అనుమతి పొందిన పక్షంలో మినహాయింపు ఇవ్వబడుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# కోల్‌కతాలో ఇడి దాడులకు నిరసన

### హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టిఎంసి ఆందోళన

**న్యూఢిల్లీ,**

కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా? నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి? ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

### మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్యం మా లక్ష్యం

### వైద్యారోగ్య శాఖ అధికారుల వర్క్‌షాపులో మంత్రి సత్యకుమార్

**విజయవాడ,**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మార్పులు రావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్



గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. చాలాచోట్ల ఎఫ్ఎంఓలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు.

# నిజాంపేట్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా, శుక్రవారం నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలోని డంపింగ్ యార్డ్ రోడ్డు, వార్డు నెం. 275 బండారి లేఔట్, బైరుని చెరువు, వార్డు నెం. 274 నిజాంపేట్ ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుధ్య పనుల నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో పేరుకుపోయిన చెత్త చదారం వ్యర్థాలను పూర్తిస్థాయిలో సిబ్బంది తొలగించి శుభ్రపరిచారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో ప్రజారోగ్య పరిరక్షణకు స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ, ఏ.ఈ లు(ఎస్.డబ్ల్యూ.ఎం), ఇంచార్జ్ ఏ.ఎం.సి.లు, మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని సహకరించారు.

# ప్రగతినగర్ లో గుంతల రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### -రోడ్డుపై బైఠాయించి బీజేపీ నాయకుల నిరసన

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్ లో ప్రధాన రహదారి పూర్తిగా




గుంతలమయంగా మారిందని, తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రగతినగర్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు ప్రగతినగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. బావర్చి సర్కిల్ నుండి అలీఫ్ సర్కిల్ వరకు క్షేత్ర స్థాయిలో బిజెపి నాయకులు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర చౌదరి మాట్లాడుతూ... ప్రగతినగర్ డివిజన్లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం గుంతల మయంగా మారడంతో తరచుగా వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిత్యం వేలాది మంది వాహనదారులు ఈ రహదారి గుండా ప్రయాణాలు కొనసాగిస్తుంటారని, ముఖ్యంగా ఉదయాన్నే విద్యార్థులు ఉద్యోగులు తమ తమ పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లే క్రమంలో గుంతల రోడ్లతో తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. కావున యుద్ధ ప్రాతిపదికన గుంతల రోడ్లను పూడ్చాలని నిజాంపేట్ సర్కిల్ అధికారులను నరేంద్ర చౌదరి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు స్థానిక ఎమ్మెల్యే, అప్పటి మంత్రి కేటీఆర్ కూడా జేఎన్టీయూ-ప్రగతినగర్ రోడ్డు విస్తరణ గురించి మాట్లాడారని, కానీ ఇప్పుడు ఒక తట్టెడు మట్టి కూడా పోయించలేకపోయారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, ఇప్పటికైనా రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చి ప్రజలను ప్రమాదాల భారి నుండి రక్షించాలని నరేంద్ర చౌదరితో పాటు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, జిల్లా నాయకులు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, సుబ్బారావు, సుమన్ రావు, రచ్చ చక్రధర్, జక్కుల రవి యాదవ్, మందపాటి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు సాయి కిషోర్, మదన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివ కుమార్ గుప్తా, కార్యదర్శి లక్ష్మి, సీనియర్ నాయకులు వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోల్ నియోజకవర్గంలోని సాగునీటి పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించిన మంత్రి దామోదర:

**హైదరాబాద్: జనవరి 9, ( అక్షర కలం న్యూస్):**

సమీక్షలో సింగూర్ కాల్వల మరమ్మత్తులు, లైనింగ్ పనులను శరవేగంగా పూర్తి చేసి వచ్చే ఖరీఫ్ కు రైతులకు సాగునీరు అందించాలని మంత్రి అధికారులను అదేశించారు. పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ఈ సమావేశంలో చర్చించారు. నియోజక వర్గంలో 40 ఏకరాలకు సాగునీరు అందించేలా చేపట్టనున్న పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ పనుల అంచనాలను వెంటనే రూపోందించి ప్రభుత్వానికి నివేదించాలని మంత్రి అధికారులను అదేశించారు. సింగూర్ ప్రాజేక్టు మరమ్మత్తుల పనులపై మంత్రి చర్చించారు. మరమ్మత్తు పనులను చేపట్టుతున్న సందర్భంగా సింగూర్ ప్రాజేక్టు లో నీటిని వృదా కాకుండా విద్యుత్ ఉత్పత్తి తో పాటు దిగువన ఉన్న ఘన్ పూర్



ఆయకట్టు తో పాటు నిజాం సాగర్ ప్రాజేక్టు ఆయకట్టు కు నీటిని తరలించి రైతులకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను అదేశించారు. ఈ సమీక్ష లో ఈ.ఎన్.సీ శ్రీనివాస్ , ఎస్.ఈ రఘునాథ్, ఈఈ, భీమ్ గార్లు పాల్గోన్నారు.

# ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్





**అక్షరకలం - నల్గొండ**

ట్రస్మా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ స్థానిక చర్లపల్లి లోని విపస్య హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించడం జరిగింది. శుక్రవారం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు బండారు ప్రసాద్, ట్రస్మా స్పోర్ట్స్ మీట్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్ కో కన్వీనర్ ముక్కామల రామ్మోహన్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధాన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడానికి, మానసిక ఉల్లాసం పెంచడం కోసం, ఆటల వల్ల విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించడం కోసం ఇలాంటి గేమ్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల కోసం ఎన్నో చేపడతామని తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల మధ్య ఐక్యత, విద్యార్థులలో సృజనాత్మకత, వారి నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ప్రైవేటు పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ట్రస్మా పక్షన వారికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల వ్యవహర్తలు యన్. రమేష్ రెడ్డి, అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, ఫయాజ్, యాదయ్య, చర్లపల్లి గణేష్, నాగేందర్, జానయ్య, మనోజ్, కళ్యాణ్, బిజు జోసెఫ్, జానారెడ్డి పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### విద్యార్థులకు బహుమతులు అందజేత



**అక్షరకలం నాంపల్లి**

నాంపల్లి మండలం పెద్దాపురం మోడల్ స్కూల్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శంకర్,ఆంజనేయులు, సంఘం నాయకులు అన్నేపాక అనిల్, నవీన్,విశ్వతేజ్,మల్లికార్జున్, తదితరులు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఖానాపూర్ అక్షరకలం**

రేపు తేదీ 10.01.26 శనివారం నెలవారి మరమ్మతుల కొరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అనగా 33/11 కేవీ ఎస్ ఎస్ ఖానాపూర్, సుర్జాపూర్, సబ్ స్టేషన్ల అన్నీ కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది, ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ సరఫరా ఉండదు మరియు 33కెవి ఖానాపూర్ ఫీడర్, విద్యుత్ లైన్లో ఆధునికరణ పనుల కూడా రేపు జరుగుచున్నవి కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఈ విషయాన్ని గమనించి మాకు మా సంస్థకు సహకరించగలరని మనవి ఇట్లు విద్యుత్ అధికారి ఎం రాంసింగ్ ఖానాపూర్ మండలం

# సంక్రాంతి పండుగకు ఆంధ్రా వెళ్లే వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలని

**అక్షరకలం సూర్యాపేట**

సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపినారు. వాహనాల రద్దీ పునరుద్ధరణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సూర్యాపేట రూరల్ పరిది జాతీయరహదారి 65 పై మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగినది అని సిఐ తెలిపినారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు మార్గం చూపిస్తూ సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల వద్ద డైరెక్షన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వాహనదారులు గమనించి వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే వారు ఈ మార్గాన్ని అనుసరించాలి. వాహనాల రద్దీ పునరుద్దరణ, ప్రమాదాల నివారణలో భాగంగా చర్యలు చేపట్టడం జరిగినది అని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి ! -

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్దతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది.**

సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్



చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్దతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001–2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అఅలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి: మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఖాసిం



**మందమరి/ చెన్నూరు జనవరి 09 అక్షర కలం ప్రతినిధి:-**

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఖాసిం సాహిబ్ సూచించారు. మందమర్రి పట్టణ సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు నియమాలను వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనవరి ఒకటి నుండి 31 వరకు జరుగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు విద్యార్థులకు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనం దారులు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేవారు, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను గంట సమయంలోపు ఆసుపత్రిలో చేర్పించేలా చొరవ తీసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమర్టియన్ పథకం ద్వారా 25వేల రూపాయల నగదు బహుమతిగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, పిఆర్ఓ దయాకర్, రవీందర్, జీవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధన్వాడ గ్రామ పంచాయతీ పాలకవర్గం ముఖ్య సమావేశం :



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,09)**

ధన్వాడ గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం శుక్రవారం నాడు సర్పంచ్ పి. జ్యోతి రామచంద్రయ్య సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వాడకు మంజూరైన గ్రామ మహిళా సమాఖ్య భవనం, గోదాం భవన నిర్మాణానికి, ధరమ్ భాయ్ మటమ్ దగ్గర స్థలం కేటాయించాలని తీర్మానించారు. గ్రామపంచాయతీ భవనానికి మరమ్మతులు చేయాలని గ్రామంలో ఎల్ఈడి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పైప్ లైన్ పనులు మరమ్మతు చేయాలని తీర్మానించారు. అదేవిధంగా ధన్వాడ బీసీ కాలనీలో ఉన్న భగీరథ వాటర్ ట్యాంక్ ను భగీరథ నీటితో నింపాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కారోబార్ బాలకృష్ణ, ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ సమస్యలపై మంత్రి సానుకూల హామీ -- అభివృద్ధి పనులకు వెలుగులు :



**( అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, జనవరి, 09)**

నారాయణపేట ఊట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన అభివృద్ధి సమస్యలను గ్రామ ప్రతినిధులు మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, కొత్తపల్లి--పాతపల్లి లింక్ రోడ్డు నిర్మాణం, అలాగే కొత్తపల్లి నుండి గున్ముక్ల వరకు రహదారి పూర్తి చేయాలన్న అంశాలపై రాతపూర్వకంగా విజ్ఞప్తి సమర్పించారు. ప్రజా ప్రతినిధుల వివరాల ప్రకారం, బిజ్వార్ నుండి రెండు కిలోమీటర్ల రోడ్డు ఇప్పటికే శాంక్షన్ అయినప్పటికీ, ఇంకా మిగిలిన 150 మీటర్ల బీటీ రోడ్డు, 120 మీటర్ల సీసీ రోడ్డు పనులు అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కోరారు. గ్రామంలో వర్షాకాలంలో నీటి నిల్వలు, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు పక్కాగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని వారు అభ్యర్థించారు. గ్రామ ప్రతినిధుల విన్నపాన్ని మంత్రి శ్రద్ధగా పరిశీలించి సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పనులు ప్రారంభించేందుకు సంబంధిత శాఖలకు వెంటనే సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యఅబశ్రీశ్రీక్రఅబశ్రీశ్రీమంలో మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, వార్డ్ మెంబర్ చిన్న కర్రే బాలప్ప, ఆర్. నరసింహ, అంకేంపల్లి నర్సింలు, ఆంజనేయులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసఅబశ్రీశ్రీమే తమ డిమాండ్లు అంటూ నేతఅబశ్రీశ్రీలు తెలిపారు. మంత్రి హామీతో కొత్తపల్లి గ్రామంలో ఆశలు పునరుజ్జీవించాయి. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయనే నమ్మకం గ్రామస్థుల్లో నెలకొంది.

## కొత్తపల్లి గ్రామ సమస్యలపై మంత్రి సానుకూల హామీ -- అభివృద్ధి పనులకు వెలుగులు :

**( అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, జనవరి, 09)**



నారాయణపేట ఊట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన అభివృద్ధి సమస్యలను గ్రామ ప్రతినిధులు మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, కొత్తపల్లి--పాతపల్లి లింక్ రోడ్డు నిర్మాణం, అలాగే కొత్తపల్లి నుండి గున్ముక్ల వరకు రహదారి పూర్తి చేయాలన్న అంశాలపై రాతపూర్వకంగా విజ్ఞప్తి సమర్పించారు.ప్రజా ప్రతినిధుల వివరాల ప్రకారం, బిజ్వార్ నుండి రెండు కిలోమీటర్ల రోడ్డు ఇప్పటికే శాంక్షన్ అయినప్పటికీ, ఇంకా మిగిలిన 150 మీటర్ల బీటీ రోడ్డు, 120 మీటర్ల సీసీ రోడ్డు పనులు అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కోరారు. గ్రామంలో వర్షాకాలంలో నీటి నిల్వలు, రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు పక్కాగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని వారు అభ్యర్థించారు.గ్రామ ప్రతినిధుల విన్నపాన్ని మంత్రి శ్రద్ధగా పరిశీలించి సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పనులు ప్రారంభించేందుకు సంబంధిత శాఖలకు వెంటనే సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్య మంలో మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, వార్డ్ మెంబర్ చిన్న కర్రే బాలప్ప, ఆర్. నరసింహ, అంకేంపల్లి నర్సింలు, ఆంజనేయులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోస మే తమ డిమాండ్లు అంటూ నేత లు తెలిపారు.మంత్రి హామీతో కొత్తపల్లి గ్రామంలో ఆశలు పునరుజ్జీవించాయి. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయనే నమ్మకం గ్రామస్థుల్లో నెలకొంది.

## ఎమ్మెల్సి నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చౌదరిగూడ మండల కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు అందచేత**

**లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఉమ్మడి కొందుర్గు మండల నాయకులు**

**అక్షర కలం షాద్నగర్**



రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడా మండలం:ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా జిల్లెడ్ చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలోని వనం చెన్నమ్మ, ముష్టిపల్లి గ్రామానికి చెందిన కన్నా నాగరాజు, ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఈడిగ శంకర్, ఏదిరా గ్రామానికి చెందిన తోక యాదగిరి మరియు ఊరడి లక్ష్మ ,తుంపల్లి గ్రామానికి చెందిన వడ్డే పెంటయ్య, వీరన్నపేట్ గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ లకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఉమ్మడి కొందరు మండల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బంగారు స్వరూప రాములు,కొందుర్గు మండల మాజీ జడ్పీటీసీ సభ్యుల కుమారుడు రామకృష్ణ, జిల్లెడ్ చౌదరి గూడ మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు, సర్పంచ్ లు ఇంద్రనగర్ సర్పంచ్ తనయుడు అక్రమ్,పద్మారం సర్పంచ్ మోహనాచారి,వచ్చ తండ సర్పంచ్ రవీందర్,ఎదిరా సర్పంచ్ విజయలక్ష్మ దామోదర్ రెడ్డి,వీరన్నపేట సర్పంచ్ సుమలత వెంకట్రాములు,ముష్టిపల్లి సర్పంచ్ కన్న జంగయ్య,మాజీ ఎంపీటీసీ పిట్ట రమేష్,ఉప సర్పంచ్ లు గుడిసె బాలరాజ్,శివకుమార్,వార్డ్ సభ్యులు రమేష్ నాయక్, నర్సింలు,మాసుల నరేష్, నర్సింలు,రాజు నాయకులు దశరథం,హరి నాయక్,, ఇస్మాయిల్,జబ్బర్ శివరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్,సురేష్,దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, రమేష్,వెంకటేష్, శేఖర్,శివ,నవీన్,యాదయ పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:**

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, బాలల సంక్షమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్ లతో కలిసి సంక్షమ శాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య–ఆరోగ్య, పౌర సంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సంవత్సరాల లోపు వయసు కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్య–ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్ దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, బాలల పరిరక్షణ కమిటీ అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# చండూరులో అక్రమ ఫైనాన్స్ దందా..!

**అప్పు కావాలంటే భూమి రాసివ్వాల్సిందే**

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వడ్డీ వ్యాపారులు**

**అమాయకులే వీరి టార్గెట్**

**అక్షరకలం, చండూరు**

చండూరు పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారిక ఫైనాన్స్ వ్యాపారాలు




జోరుగా సాగుతున్నాయి. అప్పు ఇస్తాం... కానీ భూమి రిజిస్ట్రేషన్ చేయాలి అంటూ అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్న వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.
పుట్టగొడుగుల్లా ఫైనాన్స్‌లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి లైసెన్సులు లేకుండానే గల్లీకో ఫైనాన్స్ సెంటర్ పుట్టుకొస్తోంది.

**భూమి రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

సాధారణంగా అప్పు కోసం ప్రామిసరీ నోట్లు లేదా షూరిటీలు అడుగుతారు. కానీ...ఇక్కడ కొత్తగా " భూమి రిజిస్ట్రేషను దందా మొదలైంది. లక్షల్లో అప్పు తీసుకోవాలంటే, కోట్ల విలువైన భూమిని ఫైనాన్షియర్ల పేరున రిజిస్ట్రేషన్ (సేల్ డీడ్) చేయించుకుంటున్నారు.

**అమాయకులే టార్గెట్**

అత్యవసరాల్లో ఉన్న రైతులు, చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలే వీరి ప్రధాన లక్ష్యం. డబ్బు అవసరం ఉన్న వారి బలహీనతను ఆసరాగా చేసుకుని, వారి ఆస్తులను గుప్పిట్లో పెట్టుకుంటున్నారు.

**అధికారుల పర్యవేక్షణ శూన్యం**


ఇంత బహిరంగంగా దందా జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధిక వడ్డీలకు ఆశపడి, లేదా అత్యవసరమని భూములు రాసిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి అక్రమ వ్యాపారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి చండూరులో జరుగుతున్న ఈ అక్రమ ఫైనాన్స్ దందాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి



**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షలు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షలు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 25000 నోట్ బుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు మేము కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన నాగిళ్ల భవాని ప్రసాద్ మరియు ఫరూక్నగర్ మండలాధ్యక్షలు మరియు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ కో- కన్వీనర్ మండల మాజీ అధ్యక్షలు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త మరియు యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్, మండల కోశాధికారి యశ్వంత్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి మిట్ట రమేష్, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ధన్వాడ గ్రామ పెద్ద చెరువు నుంచి, యాసంగి పంటకు సాగునీరు.



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి, 09)**

ధన్వాడ: ధన్వాడ గ్రామ పెద్ద చెరువు నుంచి యాసంగి పంట సాగునీటి కోసం నీటి విడుదల చేయాలని స్థానిక రైతులు ఎమ్మార్వో , ఇరిగేషన్ శాఖ అధికారులకు రాతపూర్వక వినతిపత్రం అందజేశారు. పెద్ద తుమ్ము క్రింద ఉన్న సుమారు 190 ఎకరాల వ్యవసాయ భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే నీరు విడుదల చేస్తే రైతులకు పెద్ద ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు అందజేసిన వివరాల ప్రకారం, యాసంగి సాగు ప్రారంభమై వారం రోజులు అయినప్పటికీ చెరువులో నీటి నిల్వ ఉండగానే విడుదల చేయకపోవడం వల్ల పంటలు అలస్యమవుతున్నాయని, మరికొంత కాలం ఆలస్యం అయితే పంట కోతలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. చెరువు నుంచి రిజర్వ్ నీళ్లను సమయానికి విడుదల చేస్తే వరి, పంటకునీరు అందుతుందని పేర్కొన్నారు. ఈ వినతిపత్రం సమర్పణలో గ్రామంలోని ప్రముఖ రైతులైన కందూరు శ్రీనివాస్ రెడ్డి, పటేల్ నరసింహులు, ముసలి నరసింహులు, ఆర్కోట్ వెంకటరెడ్డి, గుంజనూరు మల్లేష్, సాకల నరసింహులు, నా శుభాలప్ప, కొండప్ప, కొండప్ప బొడ్రాయి, గడ్డప్ప, నెంబర్ బాలప్ప తదితరులు పాల్గొన్నారు. పంట కోసం ఎదురుచూస్తున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. ఎమ్మార్వో గారు మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు వినతిని స్వీకరించి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. నీటి విడుదలపై త్వరలోనే నిర్ణయం వెలువడనుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను జయప్రదం చేద్దాం....

**కొల్చారం, జనవరి09 (అక్షర కలం):-**



జనవరి 11 వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్లో నిర్వహించే జయంతి వేడుకల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వడ్డెర కుల బాంధవులు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షలు దుర్గా సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వడ్డెర కులస్తుల ఉనికిని వెలుగులోకి తెచ్చిన ఓపన్న జయంతిని ఘనంగా నిర్వహించడం వడ్డెర బంధువుల సమిష్టి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం వడ్డెర సంఘం అధ్యక్షలు జర్పాటి రాజు, మెదక్ మండల అధ్యక్షలు సంపంగి రమేష్, రాష్ట్ర నాయకులు వల్లపు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాంగుల అశోక్ పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి మిత్రుల చేయూత

**అక్షర కలం : చిట్యాల**



తమతో పాటు పదవ తరగతి చదువుకున్న బాల్యమిత్రుడు అకాల మరణం సంభవించడంతో అతనితో పాటు చదువుకున్న స్నేహితులు ఆర్థిక సహాయం అందించి స్నేహితుని కుటుంబానికి చేయూతనిచ్చారు నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మన్నెం శేఖర్ ఇటీవల మరణించారు శుక్రవారం రోజున దశదిన కర్మ కార్యక్రమంలో శంకర్ తల్లిదండ్రులకు 1996--97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు , స్నేహితులు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, జిట్ట మల్లేష్, లింగాల యాదయ్య, రాధారపు వెంకన్న,రుద్రవరం లింగస్వామి,పోకల కరుణాకర్, వల్లపు నరేందర్, కూరెళ్ళ రవి, కర్రె లింగస్వామి, జిట్ట వెంకన్న, రుద్రవరం మల్లయ్య, ఆదిమల లింగయ్య, చేపూరి రవీందర్ రెడ్డి, కోళ్ల దానయ్య, సిలివేరు రమేష్, నూనె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అకుంఠిత దీక్షతో పని చేయాలి:ప్రొఫెసర్ కోదండరాం:

**హైదరాబాద్: జనవరి 9, ( అక్షర కలం న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్లో నియోజకవర్గ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీబాట పడదామని అన్నారు. బస్తీలలో రేషన్ కార్డులు పెన్షన్లు డబుల్ బెడ్ రూములు తదితర సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తుల లాగా దీక్షతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు ఉద్యమ సమయంలో సహకరించినట్లుగానే జన




సమితి పార్టీకి భవిష్యత్తులో సహకరించాలని కోరారు. రానున్న కాలంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని బస్తీలలో పార్టీ జెండావిష్కరణ కార్యక్రమాలు సభ్యత్వ నమోదు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జన సమితి డివిజన్ అధ్యక్షుడు గుండెల్లి రవీందర్ యాదవ్, నగర నాయకులు రామచందర్, జశ్వంత్, పుష్పలత ,అబ్రార్ ,ఇస్మాయిల్, లక్ష్మణ్, హనుమంతు గౌడ్, మాణిక్యం, గోవింద్ ముషీరాబాద్ నియోజకవర్గ జన సమితి నాయకులు అజయ్ గౌడ్, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, సుధాకర్, శంకర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# 33 జిల్లాల్లో ముమ్మరంగా కొనసాగుతున్న సీఎం కప్--2025 క్రీడాజ్యోతి ర్యాలీలు:

**పలు మండలాల్లో కొనసాగుతున్న టార్చ్ రిలే:**

**ఉత్సాహంగా పాల్గొంటున్న యువ క్రీడాకారులు:**





**హైదరాబాద్: జనవరి 9, ( అక్షర కలం న్యూస్):**

తెలంగాణ క్రీడా శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్--2025కు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు గ్రామీణ క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన క్రీడాజ్యోతి ర్యాలీలు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల వ్యాప్తంగా పలు మండలాల్లో ఈ క్రీడాజ్యోతి ర్యాలీలు దిగ్విజయంగా కొనసాగుతూ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపుతున్నాయి. పలు జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో ఆయా జిల్లాల జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లుతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ రోజు సిద్దిపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్థానిక శాసనసభ్యులు మెగా రెడ్డి పాల్గొన్నారు. అలాగే మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సంతోష్, స్థానిక శాసనసభ్యులు కే. రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఇక మరో కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ క్రీడాజ్యోతి ర్యాలీలు 17వ తేదీ వరకు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు.

# గున్ముకుల గ్రామంలో క్రీడలు ప్రారంభం




**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా రిపోర్టర్,జనవరి 09)**

ధన్వాడ: జాతీయ యువజన దినోత్సవంగా జరూపుకునే స్వామి వివేకానంద జన్మదిన వేడుకల సందర్భంగా ధన్వాడ మండలం పరిధిలోని గున్ముక్ల యువజన సేవ సంగం ఆధ్వర్యంలో గున్ముక్ల లో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం నాడు ప్రారంభించడం జరిగింది.మొదటి బహుమతి రూ,5000. రూపాయలు, రెండవ బహుమతి రూ, 3000.రూపాయలు, యువజన సేవ సంగం ప్రధాన కార్యదర్శి జీవీఆర్ తెలియజెయడశీ జరిగింది. అదేవిధంగా బహుమతుల ధాత జీవీఆర్ అని తెలియజేయడశీ.జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నర్సింగ్ కు అండగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**- నర్సింగ్ కు రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేత**

**కుత్బుల్లాపూర్/ అక్షరకలం**

126 - జగద్గిరిగుట్ట డివిజన్ నివాసి, సీనియర్ పాత్రికేయులు నర్సింగ్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. గతంలో జగద్గిరిగుట్టలోని విలేకరి నర్సింగ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆదుకుంటామని, అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ప్రకటించగా, శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే.జగన్, బిఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే తరపున నర్సింగ్ ను పరామర్శించి నగదును అందజేశారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉండే పాత్రికేయులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, జర్నలిస్టులను ఆదుకోవడానికి తాను, తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ లక్ష్మ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పార్టీ నాయకులు బాబు గౌడ్, మల్లేష్, ఆజం, పాపిరెడ్డి, శశిధర్ ముదిరాజ్, బండ మహేందర్, మెట్ల శ్రీను, సయ్యద్ సాజిద్, ముంతాజ్ అలీ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ఉపాధ్యక్షులు శ్రీధర్, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వాడితే కఠిన చర్యలు - మందమర్రి ఎస్సై రాజశేఖర్



**మందమర్రి/ చెన్నూరు జనవరి 09 అక్షర కలం ప్రతినిధి:-**

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో ప్రజలు, యువత తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని మందమర్రి ఎస్సై రాజశేఖర్ సూచించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రాణాంతకమైన దారం చైనా మాంజా గొంతుకు తగిలితే కోసుకుపోయే ప్రమాదం ఉందని, గతంలో ఇలాంటి ఎన్నో విషాద ఘటనలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. పక్షుల మరణాలు, పర్యావరణానికి మేలు చేసే పక్షులు ఈ దారానికి చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మేవారిపై పట్టణంలోని ఫ్యాన్సీ, జనరల్ స్టోర్లలో నిషేధిత మాంజా విక్రయిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు వారు ఏ రకమైన దారం వాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని కోరారు. పట్టణంలోని పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలకు, వ్యాపారులకు చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. మిలన్, బ్లూ కోల్ట్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించాలని కమిషనర్ కు వినతి పత్రం



**అక్షర కలం నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బందికి ఆరు నెలలుగా అందని జీతాలను వెంటనే చెల్లించాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ చింతా వేణుకు సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్ మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో వివిధ రంగాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి మున్సిపల్ సిబ్బందికి వెంటనే జీతాలు అందేలా చూడాలని కమిషనర్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవి నాయక్, కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యలు ఏర్పాటు చేసుకోవాలి: ఈ ఎల్ వి భాస్కర్



**నాంపల్లి: అక్షర కలం**

విద్యార్థులు ఉన్నత లక్ష్యలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు . కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే ఉన్నత లక్ష్యలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు . కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ దశ కీలకమన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఇతర ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న స్తోమత లేని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని పలువురు విద్యార్థులకు మెడిసిన్ చదివేందుకు ఆర్థిక ఉపకార వేతనం అందిస్తున్నట్లు తెలిపారు.

**కళాశాలకు వితరణ:**

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూపాయలు 40 వేల విలువగల మైక్ సెట్ ,సౌండ్ బాక్స్ లను ఫౌండేషన్ ద్వారా అందజేశా రు. కళాశాల లో నిర్వహించిన రంగోలి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల లో బోరు వేయిస్తానని, పేదరికంతో ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, పోటీ పరీక్షల కోసం కళాశాల లైబ్రరీకి తగిన పుస్తకాలు వితరణ చేస్తానని తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లను చేస్తానని, ప్రత్యేక గదులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈ ఎఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తదితరులు సర్పంచులు దామెర శోభ సహదేవ్, కడారి శ్రీశైలం యాదవ్, జంపాల రమేష్, ఈ ఎల్ బి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**ఖానాపూర్: అక్షర కలం**

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (టీఎస్టీవో) అనుబంధ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నేదురి విజయనిర్మల అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని టీచర్లు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షురాలిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు లీలారాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు సుకన్య, మంగమ్మ, గంగరాజు, సాదన, మంగ, తదితరులున్నారు.



# జిల్లాలో 20 మంది యువతకు కారుణ్య నియామకాలు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:**

జిల్లాలో 20 మంది యువతను కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలలో నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తూ, ఆకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబ పోషణ నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పర్వదిన శోభతో అక్షర హైస్కూల్ పాఠశాల కళకళలాడింది.



**అక్షరకలం నిర్మల్**



తెలుగు లోగిళ్ళలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబరాలు అక్షర క్యాంపస్ ఆవరణలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా కనకాపూర్ అక్షర హైస్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. పండగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసి సంబరాలను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కనుమరుగైపోతున్న సంక్రాంతి సాంప్రదాయాలు ఈతరం విద్యార్థిని, విద్యార్థులకు కళ్ళకి కట్టినట్టుగా భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటల విన్యాసాలు, తెలుగింటి వస్త్రధారణలు, రంగురంగుల రంగవల్లులు, కోడిపందాల కార్యక్రమాలు నిర్వహించారు. భోగిమంటల చుట్టు పాటలు పాడుతూ డాన్సులు వేస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నరేష్ రెడ్డి, రాజారెడ్డి, ప్రిన్సిపల్ సునంద మరియు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బాలో ఈరోజు రంగోలి



**నిర్మల్ అక్షర కలం**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగురంగుల కలర్స్ తో మంచి ముగ్గులను వేయడం జరిగింది ఇందులో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమాన ప్రధానం చేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వాణి మేడం గారు తెలియజేశారు విద్యార్థులలో ఆసక్తి సాంస్కృతిక కార్యక్రమాలపై అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో సంక్రాంతి పండగ సందర్భంగా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్ గారు సిరాజ్ మేడం రేఖా మేడం లక్ష్మనారాయణ వెంకటేశ్వర్లు తాహిముద్దీన్ వన్నెల భూమన్న తదితరులు అభినందించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:**



తెలుగు పండుగలలో ముఖ్య పండుగ అయినటువంటి మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని బెల్లంపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను తెలియజేసేలా కొత్తబియ్యంతో పరమాన్నం వండి, బొమ్మలకొలువు ఏర్పాటు చేసి, భోగి మంటలు వేసి, విద్యార్థులు భోగి పళ్ళు పోసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణ అందరిని ఆకర్షించింది. విద్యార్థిని, విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజిఎం అరవిందరెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ రాజేష్, డీన్ సతీష్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పల్లవి, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు నాయక్, శ్యామల, సతీ సుమ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

# పోలీసులు సమాజానికి మరింత సేవలందించాలి--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్





**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

క్రీడలు శారీరక మానసిక దృఢత్వంతో పాటు ఓర్పును స్ఫూర్తిని ఇస్తాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా అన్నేపర్తి సమీపంలో ఉన్న 12వ పోలీస్ బటాలియన్ లో ఐదు రోజులపాటు నిర్వహించిన ఇంటర్ కాయ్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 2025 ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీసు ఒక ఉద్యోగం కాదని, ఒక బాధ్యత అని అన్నారు. దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కొని ఉద్యోగాలు నిర్వహించే పోలీసులకు స్పోర్ట్స్ మీట్ నూతన ఉత్తేజాన్ని కల్పిస్తాయని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని తెలియజేస్తూ గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. పోలీసులు సమాజానికి మరింత సేవలందించాలని కోరారు. 12వ బెటాలియన్ కమాండెంట్ వీరయ్య మాట్లాడుతూ 12వ బెటాలియన్ వివరాలను తెలియజేశారు. ఇన్చార్జి కమాండెంట్ ఆంజనేయ రెడ్డి, జిల్లా కలెక్టర్ సతీమణి, తదితరులు పాల్గొన్నారు.

# 9,10 వ తరగతి ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లకు దరఖాస్తులు పూర్తి చేసి పంపించాలి ..

**కేజీవిబీ, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి..**

**10 వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకొని నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి...**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...**

**సూర్యాపేట అక్షర కలం**




రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించుటకు ప్రతి ఎం ఇ ఓ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులతో విద్యాశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 10 వ తరగతి వార్షిక పరీక్షలలో ప్రతి పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అలాగే 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్పెషల్ తరగతులు, విద్యార్థులకు అభ్యాసనన పుస్తకాలు అందించాలని , 2 ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థికి ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, స్కేలు ఇవ్వాలని సంబంధిత ఏం ఇ ఓ లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే 9,10 వ తరగతి ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్లు సంబంధించి దరఖాస్తులను సమర్పించాలని అవసరమైతే మండల తహసిల్దార్ సహాయంతో మీ సేవ సెంటర్ సిబ్బందిని పాఠశాలలకు పిలిపించి విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకొని దరఖాస్తులను జనవరి 20 వ తేది లోపు సమర్పించాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సెలవులు తదుపరి పాఠశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవసరమైతే గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా పారిశుధ్య పనులు చేయించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం బియ్యం స్టాక్ పెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు, సర్వ శిక్ష అభియాన్ కూడ సమీక్షంచారు. ఈ సమావేశంలో డి ఈ ఓ ఆశోక్,ఎస్సీ కార్పొరేషన్ సంక్షమ అధికారి దయానంద రాణి, కోఆర్డినేటర్లు రాంబాబు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:**



ప్రజా సంక్షమం, అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలన సందర్శించి కొనసాగుతున్న వంటశాల, ఇతర మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు, ప్రతి నివాసానికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, ఇతర పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## మాస్టర్ మైండ్ నెంబర్ టు బస్తీ పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు.



అక్షర కలం / ఇల్లందు.

ఇంట్లో శుభశక్తిని అందించేది కే ముగ్గులు వేస్తారని ప్రతీతి. లక్ష్మదేవిని ఆహ్వానించడానికి ఇంటికి అదృష్టాన్ని తేవడానికి చెడు శక్తులను తరిమికొట్టడానికి సూచికంగా సంక్రాంతి పండగ సందర్భంగా ఆడబిడ్డలు చిన్నారులు ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి ఆనందిస్తారని పెద్దలు పూర్వీకులు తెలిపారని పాఠశాల కరస్పాండెంట్ పెరుగు రామకృష్ణ అన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇంట్లోనే కాకుండా ఇల్లందు పట్టణం లోని నెంబర్ 2 బస్తీలో వున్న మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ హెడ్మాస్టర్ పెరుగు రామకృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఆడ పిల్లలందరిని ప్రోత్సహించేందుకు ముగ్గుల పోటీలను శుక్రవారం ఏర్పాటు చేశారు. పిల్లలు ఈ ముగ్గుల పోటీల సందర్భంగా తమ తమ ఇంట్లో ని మాతృమూర్తి అక్కాచెల్లెళ్ల ద్వారా నేర్చుకొని పాఠశాలలో వివిధ రకాల భంగిమల ప్రధాన ముగ్గులను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ అతిథులకు స్వాగతం పలకడానికి,క్రిమి కీటకాలకు ఆహారం అందించడానికి ఈ ముగ్గులు వేస్తారని తెలిపారు. ఈ ముగ్గులు సుభాన్ని, సానుకూలతను, సంపదను సూచిస్తుంది అన్నారు. ముగ్గులోని గీతలు,చుక్కలు, రంగులు, అందం తో పాటు శాస్త్రీయ ఆధ్యాత్మికతను ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కూన వేణు ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవ ర్యాలీ






సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

సంగారెడ్డిలో శుక్రవారం తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు కూనవేణు ఆధ్వర్యంలో వివేకానంద 163 వ జయంతి ఉత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ నుండి పురవీధుల గుండా స్థానిక ఐబి వరకు ర్యాలీ నిర్వహించి ఐబిలో బహిరంగ సభ నిర్వహించారు. కూనవేణు మాట్లాడుతూ వివేకానంద జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని యువత వివేకానంద అడుగుజాడల్లో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ రాయల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కృపానిది, వివిధ సంఘాల నాయకులు,కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాల ప్రారంభం

### రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం --వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ - భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి/సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు మేళా, టీజీ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష--ఆయిల్‌పామ్ పత్రాల సమగ్ర పరిశీలనా ప్రయోగశాల, నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు, రూ.5 కోట్లతో బాలికల వసతి గృహ నిర్మాణం, రూ.3 కోట్లతో 3 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వ్యవసాయ యంత్ర పరికరాలు, ఆధునిక సాంకేతిక సేద్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ సామగ్రితో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను మంత్రులు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతు మేళాలో పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ..దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు. ఆయిల్‌పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు.రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ :వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. ని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ :గుమ్మడవెల్లి ప్రాజెక్టు రింగ్‌బండ్ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నందున ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. అశ్వారావుపేటలోని అంకమ్మ చెరువు నుంచి లోతువాగు--దెబ్బతోగు ద్వారా గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన భూ సేకరణ కొంతవరకు పూర్తై, కొంత పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ భూ సేకరణను పూర్తి చేయాలని మంత్రులను కోరారు.మూకమామిడి ప్రాజెక్టు ద్వారా 7,675 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ :జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి దిశానిర్దేశంలో పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, బయోచార్ తయారీ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువ రైతులు ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలోకి రావాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకొని రైతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకంటే ఎక్కువ ఆదాయం సంపాదించే అవకాశం ఉందన్నారు. సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని, ములకలపల్లి మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మహిళలు సమీకృత వ్యవసాయం ద్వారా అధిక లాభాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమానికి పీజేటీఎస్ ఏయూ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యానశాఖ సంచాలకులు, టీజీ ఆయి ల్ఫెడ్ ఎండీ ఎండీ శ్రీమతి యాస్మిన్బాషా హాజరు అయ్యారు. సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య విజ్ఞప్తి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



దివ్యాంగులకు భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు భవనం కావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గతంలో కోరటం జరిగిందని, అందుకు వారు సానుకూలంగా స్పందించి 1000 గజాల స్థలం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని జిల్లా దివ్యంగుల సంక్షమ అధికారిని విజేత అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్భంగాను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి తీసుకువెళ్లడంజరిగింద న్నారు.తెలంగాణా రాష్ట్ర దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని ఉప్పలయ్య విజ్ఞప్తి చేశారు.

## అక్షర కలం నూతన సంవత్సరం - 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

– ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలి: మందమర్రి ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు



మందమర్రి/ చెన్నూరు జనవరి 09 అక్షర కలం ప్రతినిధి:-

అక్షర కలం దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను శుక్రవారం మందమర్రి ఎస్సై రాజశేఖర్ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ రాజలింగు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర కీలకమైనదని, సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలన్నారు. పత్రికలు సమాజానికి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర చాలా కీలకమని, పత్రికలు నిస్వార్ధంగా నిబద్ధతతో వార్త, కథనాలు రాయాలని, నిజాన్ని నిర్భయంగా వార్తలు రాస్తు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని, అక్షర కలం పత్రిక పేరు ప్రఖ్యాతలు ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర కలం జిల్లా ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్, చెన్నూరు నియోజకవర్గ పాత్రికేయులు డి. ప్రభాకర్, జాతీయ బీసీ సంక్షమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి లు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:

మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, శ్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ లతో కలిసి శ్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజ్ ల మంజూరు, రికవరీల పై జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, సెర్ప్ ఆధ్వర్యంలోని శ్రీనిధి సిబ్బంది, సామాజిక సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అన్ని రంగాలలో రాణించేందుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. జిల్లాలో 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీనిధి రుణాల లక్ష్యం 42 కోట్ల రూపాయలకు గాను 46 శాతంతో 19 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రికవరీలో భాగంగా 49 శాతం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రికవరీ పరంగా 25వ స్థానంలో కొనసాగడం జరుగుతుందని, జిల్లాలో తక్కువ రికవరీ ఉన్న మండలాల ప్రతినిధులు రికవరీ శాతాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. బ్యాంకు లింకేజీ విషయంలో 422 కోట్ల రూపాయలకు గాను 311 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ చేయడం జరిగిందని, ఓవర్ డ్యూ 0.68 శాతంగా నమోదు అయిందని, ఈ క్రమంలో సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకుని తక్కువ ప్రగతి సాధించిన మండలాలు వృద్ధి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. బ్యాంకుల వద్ద నుంచి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలాల వారిగా కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పని తీరు పరిశీలించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సిసి కార్నర్ లో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో మొదటి బ్యాచ్ లో ప్లంబింగ్, శానిటేషన్ పై నెల రోజుల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయసు గల గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో డిమాండ్ ఎక్కువగా ఉన్న పనులకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్గదర్శినిలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

-- సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- ఆకట్టుకున్న రంగవల్లులు, కైట్స్ ఫెస్టివల్

ఇల్లెందు :

ఇల్లెందులో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది.. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణలతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో ముగ్గుల పోటీ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు పండుగల యొక్క విశిష్టతలను తెలుసుకునేలా పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ తెలిపారు.



# సార్లూ.. సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తోన్న చిల్ల కాలువ దిశ మార్చండి.

సంబంధిత అధికారులకి తోగ్గూడెం, సత్యం పేట, రంగాపురం గ్రామస్థుల వినతి.

కనుమరుగు అవనున్న ప్రభుత్వ పాఠశాల, మరియు నిరు పేదల ఇళ్ళు,పొలాలు

అధికారులకి వినతి పత్రాలిచ్చేందుకు సిద్ధమౌతోన్న ఆయా గ్రామాల ప్రజలు.




అక్షర కలం/ సత్తుపల్లి

తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నిర్మిస్తోన్న, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువకు అనుసంధానముగా ఏర్పాటు చేస్తున్న కాలువ(చిల్ల కాలువ ) సత్తుపల్లి మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలోని ప్రభుత్వ యూపిఎస్ పాఠశాలను ఆనుకొని 100 మీటర్ల దూరంలో నిర్మాణం జరుగుతోందని దీంతో పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, వృద్ధులు, పశువులు అనేక ప్రమాధాలకు గురయ్యే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతగా కాకుంటే కాలువ దిశ మార్చి గ్రామాల సమీపాన సహజ సిద్ధంగా ప్రవహిస్తోన్న వాగు కాకర్లపల్లి చెరువులో కలిసే వాగుకు అనుసంధానం చేస్తే ఆయా గ్రామ ప్రజలకు క్షమదాయకంగా ఉంటోందని గ్రామస్థులు వాపోతున్నారు.

# ప్రతి వార్డు పరిధిలో ఏయే శాఖల కార్యాలయాలు పనిచేస్తున్నాయి.?

అద్దె భవనాల్లోనా ? లేక ప్రభుత్వ భవనాల్లోనా?

భవనాల తాజా స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

వార్డ్ ఆఫీసర్లను ఆదేశించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ప్రభుత్వ ఆస్తుల సమర్థ వినియోగమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రతి శాఖకు సంబంధించిన భవనాల తాజా స్థితిగతులపై సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లాలోని వార్డ్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 7 మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లతో ప్రస్తుతం వినియోగంలో ఉన్న పాత ప్రభుత్వ భవనాలు, అలాగే ఇటీవల నిర్మించబడిన లేదా అందుబాటులోకి వచ్చిన కొత్త ప్రభుత్వ భవనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డు





పరిధిలో ఏయే శాఖల కార్యాలయాలు పనిచేస్తున్నాయి? అవి అద్దె భవనాల్లోనా? లేక ప్రభుత్వ భవనాల్లోనా? అనే అంశాలపై వివరాలను సేకరించారు. పాత భవనాల పరిస్థితి, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, భవనాల భద్రత, ప్రజలకు అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే కొత్త ప్రభుత్వ భవనాల్లోకి మారేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయా? ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు ఉన్నాయా ?అనే విషయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తుల సమర్థ వినియోగమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అద్దె భవనాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై పడుతున్న అదనపు భారం తగ్గించడమే కాకుండా, ప్రజలకు ఒకేచోట అన్ని సేవలు అందేలా ప్రభుత్వ భవనాలను ఉపయోగించుకోవడం అవసరమని స్పష్టం చేశారు. పాత భవనాల్లో మరమ్మత్తులు అవసరమైతే తక్షణమే అంచనాలు తయారు చేసి నివేదికలు పంపించాలని, కొత్త భవనాల్లో విద్యుత్, తాగునీరు, మూత్రశాలలు ఫర్నిచర్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు పూర్తిగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవల అందింపులో ఎలాంటి అంతరాయం కలగకుండా కార్యాలయాల మార్పిడి ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి వార్డు ఆఫీసర్ తన పరిధిలోని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గడువులోగా అన్ని కార్యాలయాలు క్రమబద్ధంగా ప్రభుత్వ భవనాల్లోకి మారేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ ఏవో అధికారి మోతిలాల్, వార్డ్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# మునుగోడు నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయండి

ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కి రిప్రజెంటేషన్ ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య కు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కోరారు.మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీకి ఎమ్మెల్యే రిప్రెజెంటేషన్ ఇచ్చారు.

# కట్ట మైసమ్మకు మొక్కుబడి చెల్లించిన అద్దంకి రాము.

అక్షర కలం /బూర్గంపాడు

కిషోర్ శివరాం నాయక్ సర్పంచ్ గా గెలిచినందుకు ఐదు వందల మందికి మహా అన్నదాన కార్యక్రమం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ ల జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు.భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో సుందరయ్య నగర్ లో వెలసిన కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో సర్పంచ్ అభ్యర్థిగా కిషోర్ శివరాం నాయక్ గెలుపుకై తనపంతు ప్రచారం చేసి సర్పంచ్ గా గెలిచినందుకుగాను ఆలయం వద్ద మొక్కుబడి చెల్లించుకున్న అద్దంకి రాము, సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మూడు వేల పదమూడు ఓట్ల మెజారిటీతో గెలుపొందినందుకు, యువ





సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ మీద ఉన్న అభిమానం తో కట్ట మైసమ్మకు ఆ రోజున మొక్కిన మొక్కుబడిని శుక్రవారం నాడు ఆ అమ్మవారికి రెండు పెద్ద మేకపోతులతో చెల్లించుకొని సుమారు అమ్మవారి దేవాలయం వద్ద ఐదు వందల మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా ఉప సర్పంచ్ల అధ్యక్షులు రామారావు విచ్చేసి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంత చేసినారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కిషోర్ శివరాం నాయక్ పై గల అభిమానంతో దాదాపు ఐదు వందల మందికి అన్నదాన కార్యక్రమం చేయడం అనేది మామూలు విషయం కాదని, సర్పంచ్ పై ఉన్న అభిమానంతో పేదవారి ఆకలిని తీర్చిన అద్దంకి రాము కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సుందరయ్య నగర్ కాలనీ గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఇకమీదట అన్ని ఆడదూడలే

అక్షర కలం/బూర్గంపాడు



పశువైద్య, పశుసంవర్దక శాఖ మరియు డి ఎల్ డి ఏ, వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో ఉచిత గర్భ గర్భకోశ వ్యాధులపశువైద్యశిబిరంనిర్వహించబడినది. ఈ శిబిరానికి సర్పంచ్ బానోత్ సరోజ, ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విచ్చేసి రైతులందరూ ఈ పశువైద్యశిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తంముప్పై ఐదు పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించడం జరిగింది మరియు నూట నలభైమేకలకు నట్టల నివారణ మందు మరియు పలు రకాల వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం, సారపాక పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్న బాబు, గోపాలమిత్రలునాగరాజు,నాగేశ్వరరావుమరియుసూపర్వైజర్జకరయ్య,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దసరా మండపంలో రామయ్యకు ఘనంగా 'రాపత్తు ఉత్సవం'





అక్షర కలం/భద్రాచలం

శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో నేడు రామయ్యకు అట్టహాసంగా రాపత్తు ఉత్సవం నిర్వహించబడింది. శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు ఆలయంనుంచిమంగళవాయిద్యాలతో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ వద్ద గల 'దసరా మండపం' వద్దకు స్వామివారిని తీసుకువెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రాపత్తు ఉత్సవంలోకోలాటాలు,భజనలమద ్యస్వామివారువేంచేయగా,కళ ాకారుల సంగీత గానం, నృత్యాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ కె.దామోదర్రావు,సహకారం అందించగా, మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా,ఎస్. ఎల్. కాంతారావు, డా, బి. సుబ్బరాజు, డా,ఎస్.ఎన్.వి రామారావు, డా,పి. రాజశేఖర్, డా,జి.వి.వి.సుదర్శన్ రావు, డా, జయభారతి, డా,ఏ, మోహన్ రావు, డా,బి. సీతారామరాజు, జి.రాజారెడ్డి, పి.రమేష్, అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

కొత్తగూడెం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి ,.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:

ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం సిఎం కప్ క్రీడలు 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో డిసిపి ఎ భాస్కర్, ఎసిపి ప్రకాష్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సిఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలో కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల త్రివేణి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు. విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి గొబ్బి పాటలు పాడారు.విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు.పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు. పిల్లల తల్లిదండ్రులలో, పురుషులకు గాలిపటాల తయారీలో మరియు మహిళలకు రంగవల్లుల పోటీ నిర్వహించి విజేతలుగా నిలిచిన తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ పాల్గొన్నారు.



# సెయింట్ పీటర్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ప్రారంభం అయ్యాయి. సంక్రాంతి అంటేనే సంబరాల పండుగ. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో, ఆటలాడుతూ పాట పాడుతుండగా, ఘళ్ళు ఘళ్ళున గజ్జలు మ్రోగగా, బసవన్న గంతులు వేస్తుండగా, హరిదాసు కీర్తనలు పాడి, అందరినీ మురిపించగా, విద్యార్థులందరి సందడితో పాఠశాలలో ముందుగానే సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. తెలుగు ఉపాధ్యాయులు పండుగ గొప్పదనాన్ని, అంతరార్థాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో మహిళలకు ముగ్గులపోటీ కూడా నిర్వహించారు. చేతి వేళ్ళ మధ్యలోంచి తెల్లనిముగ్గు జారుతూ, వంకలొంకలుగా పర్చుకుంటూ, సూర్యకాంతిలోని సప్త వర్ణాల ఇంద్రధనస్సు నేలపై వాలిందా అన్నట్లు, సన్నజాజి పూసినట్లు, మందారం వికసించినట్లు, సన్న మల్లెల తీగ అల్లినట్లు, మహిళలు వేసిన ముగ్గులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. నగరాల్లో కనుమరుగవుతున్న పండుగ గొప్పదనం తెలిపేందుకు పాఠశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం వివిధ పండుగల సంస్కృతిని తెలిపే విధంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల చైర్మన్ శ్రీ ఆంథోనీ రెడ్డి ప్రధానోపాధ్యాయులు శ్రీ రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శిశు గృహ, సఖి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీచంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య శుక్రవారం స్థానిక శిశు గృహం, సఖి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై





అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. శిశు గృహంలో ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి బాగోగులు, భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని , క్రమశిక్షణ పాటించాలని సూచించారు. విద్యార్థులు మంచి చదువులు చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనిఆకాంక్షంచారు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయసంబంధిత అంశాల్లో ఉచిత న్యాయ సహాయం అందించ బడుతుందని తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- బీఆర్ఎస్ నాయకులు తోట రామారావు**

**- మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం**

**- కులమతాలకు అతీతంగా 60 మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ**

**అక్షర కలం/ ఖమ్మం:**

ఖమ్మం, శ్రీ మాతృ మహిళా మండలి, మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 46, 47, 48 డివిజన్లకు చెందిన సుమారు 60 మంది మహిళలకు రెండు నెలలపాటు టిఆర్ఆర్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా ఎదగాలని బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు అన్నారు. ఈ శిక్షణ ముగింపు



సందర్భంగా శుక్రవారం సారధి నగర్ లోని టిఆర్ఆర్ కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలందరికీ ఉచిత భోజన సదుపాయంతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, తోట రామారావు లు ఉచితంగా కాంప్లెక్స్‌ను ఇవ్వడంతో పాటు మహిళలకు అవసరమైన అన్ని సౌకర్యాలు దగ్గరుండి ఏర్పాటు చేయడం హర్షణీయమని మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తోట రామారావు, కార్పొరేటర్ తోట గోవిందమ్మ లు మాట్లాడుతూ... టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఇంట్లోని కుటుంబ సభ్యుల దుస్తులు కుట్టుకోవడంతో పాటు మహిళలకు సంబంధించిన జాకెట్లు, లంగాలు కుట్టడం ద్వారా కుటుంబానికి తోడ్పడగలరన్నారు. అదేవిధంగా మరింత శిక్షణ పొంది నైపుణ్యం పెంచుకుంటే ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగవచ్చని సూచించారు. ఒక మహిళ ఆర్థికంగా నిలబడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వతహాగా కుట్టుకున్న జాకెట్లు వేసుకుని రావడం సంతోషంగా ఉందన్నారు. డివిజన్లోని మహిళలు కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ఒక కుటుంబం గా ఐక్యతతో శిక్షణ పొందినందుకు అభినందనలు తెలిపారు.

# అరుదైన వైద్యంతో రోగి ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి

**సరైన సమయంలో సరైన చికిత్స యశోద హాస్పిటల్ కే సాధ్యం**

**విలేకరుల సమావేశంలో**

**యశోద వైద్య బృందం**

**సకాలంలో బ్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్ చేసి రోగి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా హాస్పిటల్ వైద్యబృందం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం : అరుదైన అద్భుతమైన చికిత్స అందించి యశోద ఆసుపత్రి వైద్యులు సమయస్ఫూర్తి తో వైద్యనిపుణులు సరైన చికిత్స అందించి ఓ రోగి ప్రాణాలు కాపాడింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ కు చెందిన వైద్యులు. సూరిశెట్టి భరత్ కుమార్ ( కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్ ) , డా. హరి కిషోర్ కామేపల్లి ( కన్సల్టెంట్ న్యూరో ఒ ఇంటర్వెంషనల్ రేడియోలోజిస్ట్ ) , శ్రీనివాస్ చీదురా ( అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ) పాల్గొని మాట్లాడారు . ఖమ్మం ప్రాంతానికి చెందిన 46 సంవత్సరాల మహిళ రెండు రోజుల క్రితం తీవ్రమైన తలనొప్పి , వాంతులు , రెండు కళ్లలో మసక చూపు వంటి సమస్యలతో మలకపేట యశోద హాస్పిటల్ కి వచ్చారు . వెంటనే యశోద హాస్పిటల్ బృందం స్పందించి ఆమెకు ఎం ఆర్ ఐ బ్రెయిన్ చేయగా ద్వైపాక్షక సబ్ ఆరాక్నాయిడ్ హేమరేజ్ ఉన్నట్లు తేలింది . అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే యశోదా హాస్పిటల్ కి రిఫర్ చేశారు . ఇక్కడ అత్యవసర పరీక్షలు నిర్వహించగా సిరిబ్రల్ ఆంజియోగ్రామ్లో ఎడమ ఏ సి ఏ ఏ 1 సిగ్మెంట్లో చిన్న పరిమాణం , విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది . అన్యూరిజం డోమ్ ఇంఫరమెడియల్లీ మరియు ఆంటీరియర్లీ వైపు ఉండగా సంబంధిత సెగ్మెంట్లో ఎక్టసినా (డ్రెస్ప్లాసిస్ సూచన) కనిపించింది . ఎడమ ఏ సి ఏ ఏ 1 మరియు ఏ 2 సెగ్మెంట్ లో మోడరేట్ వసూస్పాజం ఉన్నప్పటికీ డిస్టల్ పెర్ఫ్యూషన్ సక్రమంగా ఉంది . రోగికి టైపు ×× డైబెట్స్ మెల్లిటస్ , హైపరటెన్షన్ వంటి సహ వ్యాధులు ఉండటంతో కేసు అత్యంత క్లిష్టంగా పరిగణించబడింది . ఈ పరిస్థితి తక్షణ న్యూరో ఇంటర్వెన్షనల్ చికిత్స అవసరం . అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరో సర్జరీ సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు తక్షణ అత్యవసర సేవలు అందించి రోగి ప్రాణాలను కాపాడగలిగామని అన్నారు . ఇటువంటి అత్యంత క్లిష్టమైన బ్రెయిన్ అన్యూరిజం కేసులను కూడా విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని తెలిపారు . అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు , ఐసీయూ , ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మౌలిక సదుపాయాలు , న్యూరో ఇమేజింగ్ సాంకేతికత , అనుభవజ్ఞులైన అత్యవసర శస్త్రచికిత్స వైద్య బృందాలు మరియు నిరంతరం న్యూరో క్రిటికల్ కేర్ సేవలు యశోదా ఆసుపత్రిలో అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . అకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని చాలాసార్లు సాధారణ సమస్యగా భావిస్తాం . కానీ కొన్ని సందర్భాల్లో అది తలనొప్పి, మెదడులో దాగి ఉన్న ప్రాణాపాయకరమైన సమస్యకు సంకేతంగా ఉంటుంది . అటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి బ్రెయిన్ అన్యూరిజం మెదడులోని రక్తనాళం బలహీనమై బెలూన్లా ఉబ్బి , ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉన్న స్థితి . బ్రెయిన్ అన్యూరిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుంది . ఇది క్షణాల్లోనే స్ట్రోక్, శాశ్వత నర సంబంధిత లోపాలు, కోమా లేదా మరణానికి దారితీయవచ్చు . అలాంటి పరిస్థితుల్లో ఆలస్యం లేకుండా మెదడు స్కాన్లు చేయడం, ఖచ్చితమైన నిర్ధారణకు రావడం, వెంటనే సరైన శస్త్రచికిత్స చేయడం అత్యంత కీలకం . ఆమె కేసు పగిలిన భారీ బ్రెయిన్ అన్యూరిజం , మెదడులో అక్యూట్ రక్తస్రావం , అత్యవసర న్యూరో వాస్క్యులర్ పరిస్థితి . క్లిష్టతను దృష్టిలో ఉంచుకుని న్యూరో ఇంటర్వెన్షన్ బృందం అత్యవసర స్టెంటింగ్ చేయాలని నిర్ణయించింది . శుక్రవారం జనరల్ అనస్థీషియా ఇచ్చి పూర్తి జాగ్రత్తలతో లియో టీబీ బ్రేడెడ్ స్టెంట్ (3ఇ25 మి.మీ) ను ప్రాక్సిమల్ ఏ 2 నుండి ఏ 1 సిగ్మెంట్ వరకు అమర్చారు . స్టెంట్ అమర్చిన వెంటనే థ్రోంబోసిస్ కనిపించడంతో ఇంట్రా – ఆర్టీరియల్ టిలోఫిటోన్ ఇచ్చి నియంత్రించారు . తరువాతి ఆంజియోగ్రామ్లలో రక్తప్రవాహం సక్రమంగా పునరుద్ధరించబడి అన్యూరిజం స్థాయి తగ్గింది . అత్యవసర సిరిబ్రల్ ఆంజియోగ్రామ్ టైడెడ్ స్టెంట్ (లియో బేబీ 3ఇ25 మీ.మీ) అమరిక , ఇంట్రా ఆర్టీరియెల్ టైరోఫిటన్ ద్వారా థ్రోంబోసిస్ నియంత్రణ , డ్యూయెల్ యాంటి ప్లేట్ లెట్ థెరపీ (యాస్పిరిన్ ం టికాగ్రిలోర్) , ఐ.సి.యు సబ్జెక్టివ్ కేర్, వెంటిలేటర్ సపోర్ట్, పి.ఆర్.బి.సి ట్రాన్స్ ఫ్యూజన్, యాంటీ పైలెప్టిక్స్ , స్టాటిన్స్ , డయాటెటిక్ వంటివి చికిత్సలో ప్రధానమైన అంశాలు అన్ని అన్నారు . ఇవి అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన బ్రెయిన్ అన్యూరిజం వంటి న్యూరో వాస్క్యులర్ అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతున్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స అందుబాటులో ఉంటుందన్నారు .

# చేరువుగట్టు దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత

**ఈనెల 23 నుండి 30 వరకు బ్రహ్మోత్సవాలు**

**భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి**

**చెరువు గట్టు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి**

**ఫిర్యాదులు అన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**హయత్ నగర్ నుండి చెరువుగట్టుకు ప్రత్యేక బస్సులు నడపాలి**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఈనెల 23 నుండి 30 వరకు నిర్వహించనున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల



సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులను అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చెరువు గట్టు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు అన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. చేరువుగట్టు దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, హైదరాబాద్ తో పాటు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, అంతేగాక భక్తులు నిద్ర చేయడం ఇక్కడ అలవాటుగా ఉందని, అందువల్ల



భక్తులకు అవసరమైన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నరు. బ్రహ్మోత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, హయత్ నగర్ నుండి చెరువుగట్టు వరకు ప్రత్యేక బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రించాలని, మద్యం, మత్తు పదార్థాల వంటివి లేకుండా చూడాలని, పార్కింగ్ లో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైతే పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ దేవాలయానికి స్వయం సమృద్ధి ఉన్నందున భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

## వంద కోట్ల తో మాస్టర్ ప్లాన్....

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదగిరిగుట్ట తర్వాత అతిపెద్ద దేవాలయం చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అని అన్నారు. ప్రతి అమావాస్యకు 50 వేల వరకు భక్తులు ఇక్కడ నిద్ర చేస్తారని, ఏళ్ల తరబడి ఈ దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఈ సంవత్సరపు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వంద కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, వచ్చే నెలలో ఈ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం దేవాలయం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## 21 లోగా పనులు పూర్తి చేయాలి....

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 23 నుండి జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి సమస్యలు రాకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సిసిటీవీలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు టై అప్ చేయాలని, గుట్టపైన, పార్కింగ్ వద్ద హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, కింది నుండి దేవాలయానికి వెళ్లే రహదారి ఇబ్బందులు లేకుండా గుంతలు పూడ్చాలని అన్నారు. సమావేశం అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు పూర్తిగా విజయవంతం చేసేందుకు రూట్ ప్లాన్ తయారు చేయాలని, భక్తులు పార్కింగ్ లో దిగినప్పటి నుండి దర్శనం చేసుకుని తిరిగి పార్కింగ్ కు వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ప్రణాళికలు రూపొందించాలని, బ్రహ్మోత్సవాల సందర్భంగా 26 ఉదయం నిర్వహించే కల్యాణోత్సవం ఆరోజు ప్రముఖులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, తగినంత బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, కళ్యాణ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులకు షామీనాలు, లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని ,వాలంటీర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 21 లోగా పనులన్నిటిని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, దేవాలయ ఈవో మోహన్, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వ ర రావు, సర్పంచ్ కృష్ణ, ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు బ్రహ్మోత్సవాలలో వారి శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.



# బీసీ గురుకుల పాఠశాలలో అంగరంగ వైభోవంగా "సంక్రాంతి సంబరాలు"

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జివి. రమేష్**

**ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**ఇంటి పండగ వాతావరణం పాఠశాలలో కల్పించినందుకు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

సంక్రాంతి తెలుగు ప్రజల ప్రధాన వ్యవసాయ పండుగలో ఒకటి. ఇది ప్రకృతికి, సూర్యుడికి, రైతు కృషికి కృతజ్ఞతలు తెలుపుకునే పండుగ. సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు కనుక ఈ పండుగను మకర సంక్రాంతి అని అంటారు. రైతులు తమ కష్టానికి ఫలితంగా వచ్చిన పంటను చూసి ఆనందిస్తారు. భూమికి, పశువులకు కృతజ్ఞతలు తెలుపుతారు. ఆడవారు రంగురంగుల ముగ్గులు రంగులతో నింపి గొబ్బిళ్ళతో అలంకరిస్తారు. సంక్రాంతికి జరుపుకునే ఈ సంబరాలన్నీ



శుక్రవారం ఎంజేపీటీబీసీ అప్పాజీపేట గురుకుల పాఠశాల, కళాశాలలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు సంవర్ధక శాఖ జెడి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జివి. రమేష్, పాల్గొనగా ప్రిన్సిపల్ శ్రీ భవాని, ఉపాధ్యాయ బృందం ఆహ్వానించారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో పండగ ప్రాముఖ్యతను తెలుపుతూ కొత్త బియ్యం పాలతో పొంగలి తయారు చేయడం, రంగవల్లికలు లాంటి కార్యక్రమాలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు చేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అందమైన రంగవల్లికలు వేయటం జరిగింది. ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవాని, ఏటీపీ అరుణ, డిప్యూటీ వార్డెన్ శిరీష, ఉపాధ్యాయ బృందం కూడా రంగవల్లిక పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంబరాలు విజయవంతంగా జరుపుకున్నారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ స్పెషల్ పరమాన్నం పులిహోర సకినాలు, అరిసెలు వంటి పిండి వంటలతో ఇంటి దగ్గర ఉన్న పండగ వాతావరణం పాఠశాలలో కల్పించినందుకు విద్యార్థులందరూ కూడా ప్రిన్సిపాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీబీనగర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి**

**రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి**

**సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్ హనుమంతు రావు**

యాదాద్రి భువనగిరి అక్షరకలం

ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజు



సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారని, వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా, ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభ రోజు నుండి ఆసుపత్రి లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఎన్ని సాధారణ ప్రసవాలు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. గతం లో ఆసుపత్రి సరిగ్గా లేక ప్రసవాల కోసం బయటకి వెళ్లేవారని, ప్రస్తుతం మంచి భవనం ఉంది కాబట్టి ప్రసవాలు ఇక్కడే



జరిగేలా చూడాలన్నారు. డి డి ల రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలన్నారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అసంపూర్తిగా ఫ్లోర్ లో ఉన్న బిల్డింగ్ ను శుభ్రం చేయాలని, బిల్డింగ్ పైకి వెళ్ళడానికి మెట్లు, చుట్టూ కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహించాలి

**జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలి**

**సంబంధిత సూపరింటిండెంట్లు, అందరితో కలిపి నెలలో ఒకసారైనా సమావేశం నిర్వహించాలి**

**కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపిల్లు సేకరించాలి**

**దాబాలను కూడా ఆకస్మిక తనికీలు చేయాలి.. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రజలకు సురక్షతమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ఆహార భద్రత అధికారులు హోటల్లు, దాబాలు, తినుబండారాలు, ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత అధికారులు జిల్లాలోని



అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలని ఆదేశించారు. కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపిల్లు సేకరించాలని, ఆహార నాణ్యత, పౌష్టికాహార విలువలను తనిఖీ చేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీ ఆహారం అమ్ముతున్నట్లయితే కేసులు నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు కల్తీ ఆహారం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సులు జారీ చేయాలని, మే చివరి నాటికి జిల్లాలోని అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికెట్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ ధ్రువపత్రం జారీ విషయమై ఎంఈఓ లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల తో సమావేశం నిర్వహించి దరఖాస్తు, శిక్షణ ఇవ్వాలని, కాంప్లెక్స్ హెచ్ఎంలు హెడ్మాస్టర్లకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రహదారి 65 జాతీయ రహదారిపై ఉన్న హోటల్లు, దాబాలను ఆకస్మిక తనికీలు, దాడులు నిర్వహించి ఆహారాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఇదివరకు కేసులు నమోదు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని, పాఠశాలల్లో ఆహార వస్తువుల భద్రత, నిలువ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, ఏరియా ఆసుపత్రుల లో, సంబంధిత సూపరింటిండెంట్లు, అందరితో కలిపి నెలకు ఒకసారి విధిగా సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా జైలులో సైతం ఎఫ్ ఎస్ ఐ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. సంక్రాంతి ని దృష్టిలో ఉంచుకొని 65వ జాతీయ రహదారిపై హోటల్లు, దాబాలలో నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసే విధంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంక్షమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు.

# తారా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం..... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు విజయవంతం**

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంగారెడ్డికి చెందిన విద్యార్థులు నాలుగు రోజులపాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సులో కనబరిచిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను తారా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి కళా నైపుణ్య శిక్షణా కోర్సులు విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని తెలిపారు. అరుదైన కళారూపాలను కాపాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ కోర్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, సోలాపూర్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ జ్ఞాన ప్రబోధిని, మల్లికార్జున హైస్కూల్,



రాకంబాయి హత్తురే జూనియర్ కళాశాల, సోలాపూర్ వారి సంయుక్త సహకారంతో 25 గంటల తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ కోర్సును బోధించేందుకు సోలాపూర్‌కు చెందిన రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ మల్లికార్జున బిరాజ్‌దార్ కళాశాలకు వచ్చి, ఇక్కడే బస చేసి ప్రతిరోజు ఆరు గంటల చొప్పున శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు తంజావూరు పెయింటింగ్‌కు సంబంధించిన కనీస నైపుణ్యాలను నేర్పించారని తెలిపారు. పెయింటింగ్ అన్నది మానసిక సౌందర్యానికి, సృజనాత్మకతకు ప్రతీక అని, ఈ కోర్సులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నైపుణ్యాలు సాధించడాన్ని కలెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగాఅభినందించారు. కోర్సును సమర్థవంతంగా బోధించిన మల్లికార్జున బిరాజ్‌దార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉపాధి కల్పించే వృత్తి నైపుణ్య కోర్సుల ద్వారా విద్యార్థులు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం లభిస్తుందని, ఇతరులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యను ప్రోత్సహించే దిశగా తారా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన తంజావూరు పెయింటింగ్ సర్టిఫికెట్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసిందని, ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం పూర్తి సహకారం అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల ,జగదీశ్వర్, అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు జ్ఞాన ప్రబోధిని,సంస్థకు చెందిన మురళి, రిసోర్స్ పర్సన్ మల్లికార్జున బిరాజ్‌దార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**జయంతి ని అధికారికంగా నిర్వహించాలి**

యాదాద్రి భువనగిరి అక్షరకలం

మహిళలు చదువుకోవడం ద్వారానే సమానత్వం సాధిస్తారని భావించి మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలైన ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుమారు రెండు శతాబ్దాల క్రితం మహిళ హక్కుల కోసం, మహిళల చదువుకోసం, మహాసాధ్వి సావిత్రి భాయి పూలే కు అండగా నిలిచిన ఫాతిమా షేక్ జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని కోరారు. ఫాతిమా షేక్ సేవలను ఆలస్యంగా వెలుగులోకి రావడంతో 2014 లో మహారాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పరిచయం చేసిందన్నారు. 2021 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చారని ఆయన అన్నారు. అలాగే గూగుల్ సంస్థ 2022 లో ప్రపంచ వ్యాప్తంగా ఫాతిమా షేక్ జీవిత విశేషాలను గూగుల్ ఇండియా ప్రత్యేక డూడుల్ ద్వారా ఆమె సేవలను




కొనియాడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆమే జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి చేతుల మీదుగా బోర్లు, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..

సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో, స్థానిక మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి - విఠల్ సొంత నిధులతో చేపట్టిన 3 బోర్లు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని అన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు, రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు సీసీ రోడ్లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సొంత నిధులతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం పై మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి - విఠల్ ను ఎమ్మెల్యే అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల మౌలిక సదుపాయాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. వార్డులోని పలు సమస్యలను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి పూర్తి మద్దతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్. వెంకటేశ్వర్లు, రాఖ రషీద్, జీవీ శ్రీనివాస్, ఎర్రా కృష్ణయ్య, వడ్డేపల్లి శ్రవణ్ కుమార్, కొత్తపల్లి నాని, జలందర్, గొల్ల బాలరాజ్, పవన్,మామిడి చంద్రమల్లి తదితరులు పాల్గొన్నారు.



# కర్రలతో కాపాల ఉంటేనే చకినాలు...లేదంటే కోతుల పాలు..

అక్షర కలం నిర్మల్



సంక్రాంతి పండుగకి చకినాలు చేద్దామంటేనే కోతులతో భయపడుతున్న మహిళలు.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో కోతులతో బాంబేలెత్తుతున్న మహిళలు..సంక్రాంత్రి కి వారం రోజుల నుండి చకినాలను చేసుకుంటారు.. గ్రామాలలో కుటుంబాలు అందరూ కలిసి రోజుకు ఒక్కరి చొప్పున చకినాలు చేసుకుంటారు..చకినాలు



పండుగ సంబరం కంటే ఎక్కువ కోతుల బాధ ఉందని అంటున్న మహిళలు..మహిళలు చకినాలు చేస్తుంటే పురుషులు కర్రలతో అటు ఇటు తిరుగుతూ కొతులను కొడుతున్నారు.కోతులతో చాలా ఇబ్బంది ఉందని అధికారులు గాని నాయకులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

# రెయిన్బో హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు :

- విద్యార్థుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు....
- గాలిపటాలు ఎగరవేసిన విద్యార్థులు....
- విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉండాలి:
- పాఠశాల కరెస్పాండెంట్ షఫీ బిన్ అబ్దుల్.





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జనవరి,09)

పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రెయిన్బో హై స్కూల్ లో శుక్రవారం నాడు ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల చె ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థుల ఆధ్వర్యంలో గాలిపటాలను ఎగురవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కోలాటాలు ,ఆట పోటీలను వైభవంగా నిర్వహించారు. ట్రెడిషనల్ దుస్తులు ధరించి విద్యార్థులు రాంప్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ షో చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని పెద్ద లు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ షఫీ బిన్ అబ్దుల్, పాఠశాల ప్రిన్సిపల్... పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ లో రోడ్డు భద్రత ఉత్సవ ర్యాలీ విజయవంతం :

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా రిపోర్టర్, జనవరి ,09)

మరికల్: పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పలు వీధుల్లో శుక్రవారం నాడు ప్రభుత్వ ప్రైవేటు కళాశాల, పాఠశాలల విద్యార్థులచే రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంద్ర గాంధీ చౌరస్తాలో రోడ్డు భద్రోత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా ఆర్టిఏ అధికారి దీపిక గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు సెల్ఫోన్లో మాట్లాడుకుంటూ ప్రయాణించకూడదన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఆర్టిఏ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ లేని వాహనాలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగి యువకులు చనిపోతున్నారని వారు గుర్తు చేశారు. ఈ ప్రమాదాలకు ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం తదితర కారణాలు



ఉన్నాయని వారు గుర్తు చేశారు. అనంతరం ఈ ర్యాలీ కార్యక్రమం మరికల్ జిల్లా పరిషత్ బాలిక, బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఎంఈఓ మీర్జా కరీముల్లా, మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ కటిక ఖాజా, రిషి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హన్మంత్ రెడ్డి, రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ షఫీ బిన్ అబ్దుల్, శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు శర్మ, మణికంఠ కళాశాల కరస్పాండెంట్, వెంకటేశ్వరరావు, వెంకట సాయి పాఠశాల కరస్పాండెంట్, చెన్నారెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ వార్డు సభ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరికల్ గ్రామ యువకులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య





అక్షర కలం, సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి, జనవరి 10 :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టినట్లయితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ల్యాండ్ అట్రాసిటీ కేసులపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణచివేతకు గురైన ఎస్సీ,ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా పనిచేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. సమస్య పరిష్కారం కోరుతూ వచ్చే బాధితుల పట్ల సానుకూలంగా స్పందించి, వారి వాదనను శ్రద్ధగా వినడమే సమస్యకు సగం పరిష్కారమని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు లబ్ధిదారులకు పూర్తిగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎక్కడైనా నిధులు దుర్వినియోగమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో 2022 నుంచి 2025 వరకు 355 అట్రాసిటీ కేసులు నమోదవగా, వాటిలో 328 కేసుల్లో బాధితులకు పరిహారం అందించామని, వివిధ కారణాల వల్ల 27 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గురుకుల పాఠశాలల మరమ్మతులకు సంబంధించిన నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల విద్యార్థులకు అందించాల్సిన బ్యాగులు, పుస్తకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో 25 శాతం బడ్జెట్ విడుదల జరిగిందని, మిగతా బడ్జెట్ ను మార్చి చివర్లోగా అందిస్తామని తెలిపారు అన్నారు. జిల్లా అధికారులు స్కూళ్లను పరిశీలించి విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా తర్వాత అత్యధికంగా సుమారు 17 గురుకులాలు ఉన్న జిల్లా సిద్దిపేట అని పేర్కొంటూ, ఈ స్కూళ్లలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి వేతనాల మంజూరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. జనవరి చివరి వరకు 6 నెలల పెండింగ్ వేతనాలు త్వరలోనే చెల్లిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం హైజనిక్ భోజనం అందించాలని, వివిధ సబ్సిడీ పథకాల అమలులో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో గోడౌన్‌లు, మహిళా సంఘాల భవనాలు, పంచాయితీ భవనాల నిర్మాణానికి సంబంధించి, సంబంధిత అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. అలాగే అక్బర్‌పేట--భూంపల్లి ప్రాంతంలో పాత విద్యుత్ లైన్ మార్చి, నూతన విద్యుత్ లైన్ మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్స్ ను ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని, నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు. అలాగే భూంపల్లి పరిధిలో కూలిపోయే ప్రమాదంలో ఉన్న రెండు వాటర్ ట్యాంకుల స్థానంలో కొత్త ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కర్మచారి, పారిశ్రామిక కార్మికులకు ఇన్స్యూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసేలోపు వాటిని రెన్యువల్ చేయించాలని సూచించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రాలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. జనవరి నెలాఖరులోగా ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎటువంటి పైరవీకి తావు లేకుండా ఎల్--1, ఎల్--2, ఎల్--3 విభాగాలుగా లబ్ధిదారులను విభజించి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, జిల్లాలో నమోదయ్యే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం దిశగా జిల్లా యంత్రంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు సంబంధించి 2023 నుండి 2025 వరకు 28 కేసులు కమిషన్ సూచించగా వాటి దశల వారీగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, ఎస్సీ--ఎస్టీ కమిషన్‌కు సంబంధించిన అంశాల్లో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్లు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కొంకటి లక్ష్మనారాయణ, పాల్గొన్నారు.

# సినిమా రిబ్బన్లు కాదు లైబ్రరీ మెట్ల వద్దకు రా..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు జరిగారు



అక్షర కలం సిద్దిపేట జనవరి 09:

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. వేల మంది పోలీసుల పహారా మధ్య సినిమా థియేటర్ల ప్రారంభోత్సవానికి వెళ్తున్న సీఎంకు పక్కనే ఉన్న నిరుద్యోగుల అడ్డా అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ గుర్తుకు రావడం లేదా? అని ప్రశ్నించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎన్నికల ముందు రాహుల్ గాంధీతో కలిసి లైబ్రరీ మెట్లపై కూర్చుని.. ఏటా 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన మాట ఏమైందని నిలదీశారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్‌ను కాస్తా 'జాబ్ లెస్ట క్యాలెండర్‌గా మార్చేసిందని ధ్వజమెత్తారు. హక్కుల కోసం రోడ్డెక్కిన దిల్సుఖ్‌నగర్ విద్యార్థుల వీపులు పగలగొట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే సినిమా థియేటర్ దగ్గర కాదు, పక్కనే ఉన్న సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని హరీష్ రావు బహిరంగ సవాల్ విసిరారు. నిరుద్యోగ భృతి, స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దుద్దెడ శంభు దేవాలయ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

ఈనెల 15న జరిగే శివపార్వతుల కళ్యాణానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ట్రస్ట్ సభ్యులు.

అక్షర కలం సిద్దిపేట జనవరి 09:

సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా దుద్దెడ శంభు దేవాలయ 2026వ సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈనెల జనవరి 13, 14, 15 తేదీలలో జరిగే దుద్దెడ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ట్రస్టు సభ్యులు మాజీ మంత్రి హరీష్ రావుకి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ శంభు దేవాలయ బ్రహ్మోత్సవాలకు శివపార్వతుల కళ్యాణానికి తప్పకుండా హాజరవుతానని, దుద్దెడ శంభు దేవుని కృపాకటాక్షలతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, ట్రస్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్, నాయకులు దోమల ఎల్లం, పబోజు భాస్కర్, సలేంద్ర రమేష్ చందర్, ఎండి.మగ్దుమ్, పల్లె బాబు, బసవరాజు నవీన్ చంద్, జక్కుల శ్రీశైలం, కెమ్మసారం సంతోష్, మెరుగు శివ కుమార్,గాధగోని రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక కార్యకర్తలకు పార్టీ టికెట్లు ఇవ్వాలి

టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09:

రాష్ట్రంలో సంవత్సరాలుగా ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న సామాజిక కార్యకర్తలకు రాజకీయ పార్టీల్లో తగిన గుర్తింపు ఇవ్వాలని, తెలంగాణ బలహీన వర్గాల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ వేదిక జిల్లా అధ్యక్షుడు గుడిసెల రాజారాం తో కలిసి ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్లు సామాజిక కార్యకర్తలకు కేటాయించాలని రాజకీయ



పార్టీలను ఆయన కోరారు. ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాలను పంచుకుంటూ, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక కార్యకర్తలే నిజమైన నాయకులని, అలాంటి వారిని పక్కన పెట్టి డబ్బు, బలప్రదర్శన, వంశపారంపర్య రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజాస్వామ్యం బలహీనపడుతోందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కార మార్గాలు చూపగల సామర్థ్యం సామాజిక కార్యకర్తలకే ఉందని, వారికి ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే పాలన మరింత ప్రజోపయోగంగా మారుతుందని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, బలహీన వర్గాలకు చెందిన సామాజిక కార్యకర్తలకు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీబీఎస్ఎస్ సభ్యులు హుస్సేన్, సమ్మయ్య లు పాల్గొన్నారు.

# సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఆలస్యం అయిన కష్టపడితే కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయనే విషయానికి సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అలివేని నర్సింహ రెడ్డి ఉదాహరణ అని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సదాశివపేట పట్టణం లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అలివేణి నర్సింహ రెడ్డి ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గారెడ్డి, నిర్మల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులకు సరైన గిట్ట బాటు ధర కల్పించడం మార్కెట్ కమిటీ బాధ్యత వహించాలన్నారు. మార్కెట్ కమిటీ లో రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉండేలా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు,సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ ప్రభు, సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ చందర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ ,సిద్దన్న తదితరులు పాల్గొన్నారు



## మాయావతి జన్మదిన బహిరంగ సభను విజయవంతం చేయండి

**బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం**






**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**

జనవరి 15న మాయావతి జన్మదినం సందర్భంగా జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని నీలకంటేశ్వర ఆస్పత్రిలో జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర కోఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ప్రకటించారు. పట్టణ కమిటీ లను, వార్డ్ కమిటీ లను ఏర్పాటు వేయాలని తెలిపారు. బహుజన ఉద్యమ బలోపేతం కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కార్యకర్తల ను కోరారు. జనవరి 15న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 70వ జన్మదినం సందర్భంగా జోన్ స్థాయి లో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ కు జిల్లా నుండి ఎక్కువ జన సమీకరణ చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, గాజుల శంకర్, ఎండి మాతిన్ ఖాన్, రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం సిమెంట్ ట్యాంకర్ డీసీఎం ఢీ.. ముగ్గురి మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



**మిర్యాలగూడ,జనవరి 9 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోని ఈదుల గూడ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిమెంట్ ట్యాంకర్ లారీని డీసీఎం ఢీకొట్టడంతో, డీసీఎం లో ఉన్న ముగ్గురు కూలీ పని అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరంతా బీహార్ కు చెందిన కూలీలుగా గుర్తించారు. మృతి చెందిన వారిలో బీరు బాయ్, సంతోష్, సూరజ్ ఉన్నారు. సుజిత్ కుమార్, కిషన్, సికిందర్ లు తీవ్రంగా గాయపడ్డారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీని శంషాబాద్ నుండి గుంటూరు కి ఇటాలియన్ మార్బుల్ తీసుకెళు_న్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో మార్బుల్ లు మీద పడి కూలీ లు మృతి చెందగా, సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషణరావు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు.

**అక్షర కలం నిర్మల్**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని కడెం ప్రాజెక్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్న 18.34 లక్షల చేప పిల్లలు, 2 లక్షల రొయ్య పిల్లలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. గ్రామాల్లో మండలాల్లో ఉన్న అన్ని చెరువుల్లో చేప పిల్లలు రొయ్య పిల్లలు విడుదల చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మత్స్యకారులు చేపల అమ్మకాలు విస్తృతంగా చేపట్టి వారు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కడెం ప్రాజెక్టులో రెండు రోజుల్లో చేప పిల్లలు రొయ్య పిల్లల విడుదల పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణ్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి రాజనర్సయ్య, ఎఫ్ డి ఓ విజయ కిరణ్, కడెం సర్పంచ్ విజయ్ నాయకులు మత్స్యకారులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సుపరిపాలన అందించాలి : మంత్రి పొంగులేటి

**– సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాలి**

**– సీతారామ ప్రాజెక్టు ద్వారా ఐదు మండలాలకు సాగునీరు**

**– నూతన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభలో వెల్లడి**

**అక్షర కలం/ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో:**

ఇల్లెందు : అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సుపరిపాలన అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఇంటింటికీ సంక్షేమం.. సర్పంచులదే బాధ్యత**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం విజయాన్ని అందించారని స్పష్టం చేశారు. "సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. ఇందులో సర్పంచులు కీలక పాత్ర పోషించి, పథకాలను ఇంటింటికీ చేర్చాలి" అని సూచించారు.





**త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అధైర్యపడొద్దని, మరో మూడు విడతల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన.. డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత**

ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. "సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తాం. దీని కోసం వచ్చే బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయిస్తాం" అని ప్రకటించారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీలో అలరించిన సంక్రాంతి సంబరాలు



**అక్షరకలం నాంపల్లి**

నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషధారణలో సంక్రాంతి పండుగకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటిముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి,ఆ పిడకల భస్మాన్నీ నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చెడు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగి మంటల్లో వేయాలన్నారు. అదేవిధంగా రేగి పండ్లను నీళ్లలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటలతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కోడి ప్రీతి, కోడి శృతి, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**అక్షర కలం నాంపల్లి**

సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని,జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు



ఓటు హక్కు కల్పించాలని,జాతీయ విద్యా విధానాన్ని ( ఎన్ ఈ పి -2020) రద్దు చేయాలని,పాఠశాలల విలీనం, మూసివేతను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి)సంపూర్ణ మద్దతుగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న జడ్పీహెచ్ఎస్ పెన్షనర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు

## కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే 1.708 మంది అనుమానితులు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 9**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో 1,708 మంది కుష్ఠ అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి 1 వ తేదీ నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు కుష్ఠ అనుమానితులను పరీక్షించి నిర్ధారణ చేయడం జరుగుతుంది , ఇందులో ఇప్పటివరకు 1,013 మందిని పరీక్షించి 22 మందిని కుష్ఠు వ్యాధి గ్రస్తులు గా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగింది. వచ్చినటువంటి అనుమానిత కేసులలో కొమరారం, గుండాల , రొంపేడు చంద్రుగొండ, ఎర్ర గుంట ఆరోగ్య కేంద్రాల పరిధిలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .తుకారాం రాథోడ్ తెలిపారు. గత నెల చివరి వరకు జిల్లాలో కుష్ఠ వ్యాధి మందులు వాడే వారి సంఖ్య 52 మంది , యందులో 45 ఎంబీ కేసులు గా 7 పిబి వ్యాధిగ్రస్తులు గా మందులు వాడుతున్నారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలో 37 మంది , భద్రాచలం డివిజన్ పరిధిలో 15 మంది వ్యాధికి చికిత్స నిమిత్తం మందులు వాడుతున్నారు, మరియు డీఎం ఓ హెచ్ఓ మాట్లాడుతూ మిగిలిన అనుమానిత వ్యక్తులను త్వరలో నిర్ధారించి మందులు అందజేస్తామని తెలియచేసారు. సమసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి, తిమ్మిరిగా, గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి, అది కుష్ఠ వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును. అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకా కుష్ఠ వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్ట్ జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.



## జనవరి 30 లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల పాటు ఉచిత శిక్షణ అందించే ఫౌండేషనల్ కోర్సు ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి భోజన వసతితో కూడిన 5 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన 100 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు, మైనారిటీ లకు కలిపి 15 శాతం, ఓవరాల్ మహిళలకు 33.3 శాతం, దివ్యాంగులకు ఐదు శాతంగా చొప్పున రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్షకు వెబ్ సైట్ లో జనవరి 30 లోపు దరఖాస్తులు సమర్పించాలని, ఫిబ్రవరి 8న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9866726277, 7981988667 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955